ప్రజాజ్యోతి

# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 26-10-2025 పేజీలు : 4




# హంటర్ రోడ్‌లో రాగూర్ సినిమా సీన్ రిపీట్

**మృతి చెందిన వ్యక్తికి ట్రీట్మెంట్**

**పేరుతో రెండు లక్షలు వసూలు!**

**హన్మకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25, (ప్రజా జ్యోతి):** హంటర్ రోడ్‌లోని మెడికోవర్ ప్రైవేట్ ఆసుపత్రిలో మానవత్వం మరిచిపోయిన ఘటన చోటుచేసుకుంది. మృతి చెందిన వ్యక్తికి "ట్రీట్మెంట్" చేస్తున్నామని చెప్పి కుటుంబ సభ్యుల నుంచి రెండు లక్షల రూపాయలు వసూలు చేసిన ఘటన పెద్ద దుమారమే రేపుతోంది. చెన్నారావుపేట మండలానికి చెందిన మహేష్ అనే యువకుడు నిన్న గడ్డి మందు తాగి ఆరోగ్యం విషమించడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన మెడికోవర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు మహేష్ పరిస్థితి సీరియస్‌గా ఉందని చెప్పి చికిత్స పేరుతో భారీ మొత్తాన్ని వసూలు చేయడం ప్రారంభించారు. అయితే, కుటుంబ సభ్యుల ఆరోపణల ప్రకారం, మహేష్ నిన్ననే మృతి చెందినా, ఆ విషయం దాచిపెట్టి ఆసుపత్రి యాజమాన్యం నిన్న లక్ష రూపాయలు, ఈరోజు మరొక లక్ష రూపాయలు వసూలు చేసిందని తెలుస్తోంది. పరిస్థితి బయటకు రావడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. మృతదేహం ఇవ్వాలంటే మిగిలిన బకాయిలు చెల్లించాలని ఆసుపత్రి సిబ్బంది ఒత్తిడి తెస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇటీవలి కాలంలో ఇదే మెడికోవర్ ఆసుపత్రిలో ఇలాంటి అనేక ఘటనలు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, జిల్లా వైద్య శాఖ అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల నియంత్రణపై అధికారుల నిర్లక్ష్యం బహిర్గతమవుతుండగా, ఈ ఘటనపై వెంటనే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గుప్త నిధుల కోసం తవ్వకాలు..

**- ఏడుగురు అరెస్ట్.. - గుప్త నిధులు గుర్తించేందుకు వినియోగించే మెటల్ డిటెక్టర్ స్వాధీనం..**




**హన్మకొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 25, (ప్రజాజ్యోతి):** టాస్క్ ఫోర్స్ ఎసిపి మధుసూదన్ తెలిపిన వివరాల మేరకు ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుప్త నిధుల కోసం తవ్వకాలు చేస్తున్న ఏడుగురిని అరెస్ట్ చేసి వారి నుండి గుప్త నిధులు గుర్తించేందుకు వినియోగించే 3 లక్షల విలువ గల మెటల్ డిటెక్టర్, క్రెటా కారు (టీఎస్15ఇ ఎల్ 4466),1 ట్యాబ్,7 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని తదుపరి చర్య నిమిత్తం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ కు అప్పగించడం జరిగిందని తెలిపారు.నర్సింగోజు శంకర్, ముద్దంగుల రవి, కంది శివాజీ,ఉట్ల అశోక్, పడమటిండి రాజు, ఎర్రం శరత్ రెడ్డి, మౌటం నాగరాజు, ఒక నిందితుడు ఐతరబోయిన తిరుపతి పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సార్ల రాజు, ఆర్ఎస్ఐ భాను ప్రకాష్, ఏఎస్ఐ ఉప్పలయ్య, డబ్ల్యూ ఏ ఎస్ ఐ రాజేశ్వరి, కానిస్టేబుల్స్ సురేష్, సాంబరాజు, సురేందర్, శ్రీనివాస్ లను ఎసిపి మధుసూదన్ అభినందించారు.






## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో

# బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి**

**ఉప ఎన్నికల ప్రచారంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

3

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 25:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారి టీతో గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ అసెంబ్లీ పరిధి 94వ డివిజన్‌లోని సీతానగర్, వినోభానగర్, ఐక్యమత్యనగర్, ద్వారకానగర్ మారుతినగర్ లలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నిక ప్రచారం నిర్వహించారు.

# కోట గుళ్ళ లో ఘనంగా నాగుల చవితి వేడుకలు

**నాగేంద్ర స్వామికి పంచామృతాలతో అభిషేకం**

**భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన మహిళలు**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 25:**
గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శనివారం నాగుల చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు అనంతరం ఆలయ ప్రాంగణంలోని నాగేంద్ర స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నాగదేవుని పుట్ట వద్ద పాలు పోసి దీపాలను వెలిగించారు. కార్తీక మాస నాగుల చవితి కావడంతో పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పూజలు నిర్వహించిన భక్తులకు ఆలయ అర్చకులు నాగరాజు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 25:**
గణపురం మండలంలోని రంగారావు పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు వేముల శ్రావణ్ తండ్రి వేముల నర్సయ్య మృతి చెందగా శనివారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ప్రమర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహా రావు, నాయకులు, చాలా కిష్ట స్వామి వైనాల వెంకటేష్ బండారి మహేందర్ మద్యల అశోక్ మామిడి రమణాగారు కొత్తపెల్లి కుమారస్వామి రామాచారి మోటపోతుల రమేష్ మామిడి రాజు తదితరులు, పాల్గొన్నారు.

# కార్తీక దీపోత్సవానికి కోటగుళ్లకు నూనె వితరణ

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 25:** గణపురం మండల కేంద్రం లోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో నిర్వహించే కార్తీక దీపోత్సవానికి గణపురం మండల కేంద్రానికి చెందిన రౌతు కిషోర్ స్వర్ణలత దంపతులు నూనె క్యాన్లను అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు శివయ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని పూజారి నాగరాజు ఆశీస్సులు అందించారు.



# కేజీబీవీ విద్యార్థిని అజ్మీర మానస జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక

**శాలువాతో సన్మానించిన స్పెషల్ ఆఫీసర్ ఆవుల సునీత.**

**నల్లబెల్లి/ అక్టోబర్ 25( ప్రజా జ్యోతి ):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన అజ్మీర మానసను పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఆవుల సునీత ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం శనివారం శాలువాతో సన్మానించి అభినందించింది. హైదరాబాద్ జియాగూడలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అక్టోబర్ 21 నుండి 23 వరకు జరిగిన అండర్-19 రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలలో కేజీబీవీ నల్లబెల్లి ఇంటర్ సిఇసి ఫస్ట్ ఇయర్ విద్యార్థిని మానస 55 కిలోల విభాగంలో మొదటి స్థానాన్ని సాధించింది. ఈ కీర్తితో ఆమె నవంబర్ 1 నుండి 5 వరకు హర్యానాలోని పాలిపట్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు అర్హత పొందింది. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఆవుల సునీత మాట్లాడుతూ, మానస సాధించిన




ఈ విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొని, జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు మానసకు శుభాకాంక్షలు తెలిపారు.

# టియుడబ్ల్యూజే(ఐజేయు) ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటీ నియామకం



**వరంగల్ సిటీ, అక్టోబర్ 25(ప్రజాజ్యోతి):**
టియుడబ్ల్యూజే(ఐజేయు) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ్ రాంచందర్ అధ్యక్షతన శనివారం నగరంలోని ఓ ఫంక్షన్ హాల్ లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కమిటీ లో ఖాళీగా ఉన్న మూడు పోస్టులను నియమించడం జరిగింది. యూనియన్ జాయింట్ సెక్రటరీగా బదావత్ బాలాజీ (వరంగల్ ఆంధ్రప్రభ), కార్యవర్గ సభ్యులుగా గూగులోతు నరసింహ (చెన్నారావుపేట మండలం ప్రజాపక్షం), గాదెం రవి (దుగ్గొండి మండలం తెలుగు పత్రిక) లను నియమించడం జరిగింది. అలాగే వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీని కూడా నియమించడం జరిగింది. కమిటీ అధ్యక్షుడుగా కందుల శ్రీధర్ (99టీవీ వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్), ప్రధాన కార్యదర్శిగా ఊరటి రాజు (బి ఆర్ కె న్యూస్ నర్సంపేట), కోశాధికారి ఎండి నాజర్ (ఆర్ టీవీ వర్ధన్నపేట), ఉపాధ్యక్షులుగా తరాల రవితేజ (స్వతంత్ర టీవీ వరంగల్ ఈస్ట్), దైనం పల్లి చైతన్య (సిటీ న్యూస్ వరంగల్ ఈస్ట్), అమ్మ రాజు (10టీవీ నర్సంపేట), సహాయ కార్యదర్శి లుగా బేతి ఉమాశంకర్ (%ఎ5 చీవం% వరంగల్ ఈస్ట్),సిద్దోజు నితీష్ (క్యూ న్యూస్ వరంగల్ ఈస్ట్), వి కె రవీందర్ (మహా న్యూస్ వర్ధన్నపేట), కార్యవర్గ సభ్యులుగా పెసరి రాజేంద్రప్రసాద్ (భారత్ టుడే వరంగల్),మేరుగు రాము ( వి6 నర్సంపేట),ఆగారపు స్వామి( ఎన్6 నర్సంపేట) మునుగోటి అనిల్ కుమార్ (ఎన్ టీవీ వర్ధన్నపేట)లను నియమించడం జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్,కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ,ఉపాధ్యక్షులు కూర్ల వెంకటేశ్వర్లు, మహాదేవుని జగదీష్, జాయింట్ సెక్రటరీ లు బొమ్మగాని సతీష్ కుమార్, చింతనూరి రాజు, కార్యవర్గ సభ్యులు ఎండి హుస్సేన్ పాషా, బాబర్,అక్రమ్ లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**దామెర, అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):**
బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఒగ్లాపూర్ గ్రామాభివృద్ధి చైర్మన్ కేతిపెల్లి శ్రీధర్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని ఒగ్లాపూర్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన నత్తి సారయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని గ్రామాభివృద్ధి చైర్మన్ కేతిపెల్లి శ్రీధర్ రెడ్డి పరామర్శించారు. తమ వంతుగా ఆర్థిక సాయం అందించి, సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కిన్నెర రమేష్(ఆర్ట్స్), కీసరి రమేష్, కిన్నెర రామస్వామి, కేతిపెల్లి రాజిరెడ్డి, నల్ల దయాకర్, కిన్నెర (పోగు) రాజు, నల్ల సునీల్, నల్ల శంకర్, నల్ల కుమార్, కిన్నెర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**టేకుమట్ల అక్టోబర్ 25 ప్రజాజ్యోతి న్యూస్ :** టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాలల్లో ఇటీవల మరణించినవారురామకిష్టాపూర్(టి)లోఅంబీర్స్వరూప,టేకుమట్ల వాస్తవ్యులు మాచర్ల రమణయ్య, ఆరెపల్లి గ్రామ వాస్తవ్యులుపోతుగంటి లింగారావు,గర్మిళ్లపల్లి గ్రామవాస్తవ్యులు పెర్కారి కౌసల్య వారి చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి. వారి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్,ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ముఖ్య నాయకులు ఆది రఘు,బండెల నరేష్,నేరెళ్ల శ్రీనివాస్,ఉద్దమారి మహేష్,లింగారెడ్డి, కొండ్ర ఓదెలు,నల్లబెల్లి రవీందర్,దొడ్ల కోటేశ్వర్,గువ్వాడి లక్ష్మణ్,శ్రీధర్ రెడ్డి, అన్నయ్య,మహేందర్,పసరగొండ లక్ష్మణ్, బాబురావు,గువ్వాడ శివ,గొల్లపెల్లిరఘు,సంపత్, శ్రీనివాస్,సాంబశివరావు,తదితరులు పాల్గొన్నారు.

## మాధవరావుపల్లి అంగన్వాడీలో పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమం




**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 25:** గణపురం మండలంలోని మాధవరావుపల్లి కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి డబ్బు ఓ మల్లీశ్వరి హాజరై మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందన్నారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు.అంగన్వాడి కేంద్రాల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యాబోధన జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మల్లీశ్వరి సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పి లక్ష్మి, అంగన్వాడీ టీచర్ ,ఏ దివ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలి

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి**

**ఉప ఎన్నికల ప్రచారంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 25:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ అసెంబ్లీ పరిధి 94వ డివిజన్ లోని సీతానగర్, వినోభానగర్, ఐక్యమత్యనగర్, ద్వారకానగర్ మారుతినగర్ లలో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదర్శభావాలు కలిగిన వ్యక్తి నవీన్ యాదవ్ అని, అలాంటి వ్యక్తిని ఎన్నుకుంటే జూబ్లీహిల్స్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకు మంచి పనులు చేసి ఓట్లు అడుగుతున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రెండేళ్లలో మేము చేసిన మంచి పనులు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నామని, బీఆర్ఎస్ మాత్రం అసత్య ప్రచారాలు చేస్తూ, సానుభూతితో ఓట్లు అడుగుతోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరోపించారు.

## కోటగుళ్ళ ను సందర్శించిన ఇంగ్లండ్ దేశస్థులు



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 25:** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను శనివారం ఇంగ్లాండ్ దేశానికి చెందిన దంపతులు మిచెల్ రిచర్డ్, ఎలిజబెత్ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ చరిత్రను శిల్పకళ నైపుణ్యాన్ని రామప్ప గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. అనంతరం ఇంగ్లాండ్ దేశస్థులు ఆలయ శిల్ప సంపదను ఆలయ ప్రాంగణంలోని శివ ద్వారా పాలక విగ్రహాలను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. కోటగుళ్ళ శిల్ప సంపద ఎంతో అద్భుతమని వారు ఈసందర్భంగా అన్నారు.

## శ్రీ నాగలింగేశ్వర ఆలయంలో భక్తుల కోలాహలం


**నాగుల చవితి సందర్భంగా పోటెత్తిన భక్తులు**



**గణపురంప్రజాజ్యోతి అక్టోబర్ 25 :** గణపురం మండల కేంద్రంలోని కాకతీయ కళాక్షేత్రం రెడ్డి గుడి శ్రీ నాగలింగేశ్వరాలయం లో శనివారం నాగుల చవితి సందర్భంగా ఆలయంలో ఆలయ అర్చకులు పానుగంటి భద్రయ్య సూర్యోదయ సమయంలో మొదట గణపతి పూజతో పూజా కార్యక్రమం మొదలుపెట్టి శ్రీ నాగలింగేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించడం జరిగింది అదేవిధంగా నాగుల చవితి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గల నాగేంద్ర స్వామి పుట్టకు అభిషేకాలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్య లో పూజా కార్యక్రమంలో పాల్గొని నాగేంద్ర స్వామి వారికి పాలు పండ్లు పూలు సమర్పించారు పూజా కార్యక్రమం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు ఆశీర్వచనాలు ఇవ్వడం జరిగింది ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రానున్న కార్తిక పౌర్ణమి రోజు ఆలయంలో సాయంత్రం 10,000 దీపాలతో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ప్రతి ఏటా నిర్వహించే దీపోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఆలయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితర భక్తులు పాల్గొన్నారు.

## పట్టాభి రామలయానికి గ్రానైట్ రాయి అందించి సీఐ దంపతులు

**బూర రాజగోపాల్ రజిత సీఐ(పర్వాతగిరి)**



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 25:** గణపురం మండల కేంద్రం లోని పట్టాభి రామాలయం లో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గణపతి శివలింగ నవగ్రహ అష్ట బలిపీఠ ప్రతిష్టాపన కొరకు తమ వంతుగా స్థానిక గణపురం మండల కేంద్రానికి చెందిన బూర రజిత రాజగోపాల్ గౌడ్ సిఐ పర్వాతగిరి 33000 రూ విలువ గల గ్రానైట్ రాయి పట్టాభి రామాలయనికి అందజేశారు ఆలయ కమిటీ పాల్గొన్నారు.

## న్యాయం చేయాలని భర్త ఇంటిముందు భార్య నిరసన



**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 25:** గణపురం మండలంలోని మైలారం గ్రామంలో భర్త ఇంటిముందు భార్య బైఠాయించి శనివారం నిరసనకు దిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే కాటారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లాస్య గణపురం మండలం మైలారం గ్రామానికి చెందిన కండి నవీన్ తో 2021 డిసెంబర్ 29 న పెద్దల సమక్షంలో వివాహం జరిగింది కాగా ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తున్న నవీన్ గత రెండున్నర సంవత్సరాలుగా లాస్యను అదనపు కట్నం కోసం శారీరకంగా మానసికంగా వేధిస్తున్నట్లు వేరే వ్యక్తులతో అక్రమ సంబంధాన్ని కలిగి ఉన్నట్లు తల్లిదండ్రుల ప్రోత్బలంతో నవీన్ తనను వేధిస్తున్నట్లు లాస్య ఈ సందర్భంగా తెలిపారు కాగా గతంలో కొన్నిసార్లు పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీలు జరిగినా నవీన్ ధోరణిలో ఎటువంటి మార్పు రాలేదని లాస్య ఆవేదన వ్యక్తం చేశారు తనకు న్యాయం జరిగే విధంగా పోలీసులు స్పందించాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తి చేశారు.తనకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తానని ఈ సందర్భంగా లాస్య తెలిపారు.

# ఘనంగా నాగుల చవితి వేడుకలు



**వరంగల్ సిటీ, అక్టోబర్ 25(ప్రజాజ్యోతి):** నగరంలోని ఉర్సు ప్రాంతంలోని శ్రీ నాగేంద్రస్వామి దేవాలయం (నాగమయ్య గుడి) లో నాగుల చవితి సందర్భంగా శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగ దేవత పుట్ట వద్ద తెల్లవారు జామునుంచే భక్తుల సందడి కనిపించింది. పుట్టలో పాలు పోసి చల్లగా కాపాడాలంటూ వేడుకున్నారు. అధిక సంఖ్యలో స్థానికులు విచ్చేసి మొక్కిన మొక్కులు తీర్చుకొని వెళ్లారు. ఆలయ ప్రధాన అర్చకులు జాగర్లమూడి శ్రీరాం శర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు గావించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈఓ, కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబ నాగేంద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈవో పి ప్రసాద్, దేవస్థానం ఫౌండర్ అండ్ చైర్మన్ తోట నర్సింలింగం, ధర్మకర్తలు శంకేసి అనిల్ కుమార్, వనం వేణు, ఈదుల లావణ్య, విలాసాగరం సంధ్య, వడ్లకొండ జగన్నాథం మరియు కాంగ్రెస్ నాయకులు జినుక రమేష్, దాసి రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల పై వ్యాసరచన పోటీలు

**-కొయ్యూరు ఎస్ఐ 2 రాజన్ కుమార్**

**మల్హర్, అక్టోబర్ 25 ప్రజాజ్యోతి :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా కొయ్యూరు ఎస్ఐ 2 రాజన్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ఎడ్లపల్లి మోడల్ స్కూల్, దుబ్బపేట కెజీబీవి బాలికల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు అనే అంశం పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పోలీసుల విస్తృత తనిఖీలు

**మల్హర్, అక్టోబర్ 25 ప్రజాజ్యోతి :** మండలంలోని కొయ్యూరులో శనివారం కొయ్యూరు ఎస్ఐ 2 రాజన్ కుమార్ ఆధ్వర్యంలో మంథని - కాటారం ప్రధాన రహదారి పై పోలీసులు విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. పలు అనుమానిత వాహనాలను నిలిపి క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనదారుల లైసెన్సులను ఇతరత్రా ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపితే సీజ్ చేస్తామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని సూచించారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్స్ మోసిన్, మాచర్ల మధుకర్, టీజీ ఎస్పీ స్టాఫ్, మోత్కూరి భూపాల్, త్రివాసు, శివ పాల్గొన్నారు.



# వెంకటాపూర్ జడ్పీ హైస్కూల్ లో వ్యాసరచన పోటీలు



**వెంకటాపూర్ అక్టోబర్ 25 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు నిర్వహించారు.అనంతరం జడ్పీ హైస్కూల్ విద్యార్థులను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విద్యార్థులతో ఓపెన్ హౌస్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ యొక్క పని తీరు,పోలీస్ స్టేషన్ యొక్క విధి విధానాలుగురించి అవగాహన కల్పించడం జరిగింది.వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ప్రకటించి అందించడం జరుగుతుందని ఎస్సై చల్ల రాజు పేర్కొన్నారు.

# దశ దిన కర్మకు హాజరైన మాజీ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):** దశ దిన కర్మకు మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్హాజరైబాధితకుటుంబాన్ని పరామర్శించారు..అమీనాబాద్ గ్రామానికి చెందిన ఎర్ర సుగుణమ్మ ఇటీవల మరణించగా కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ వారి స్వ గృహానికి చేరుకొని ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులైన వెంకట్ రెడ్డి మల్లా రెడ్డి లను పరామర్శించారు.. ?ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధు సుధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్ మండల కార్యదర్శి వెంకన్న కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ మాజీ ఎంపిటిసి ధోని కమలమ్మ మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్ నారాయణ రెడ్డి తిరుపతి రెడ్డి నర్సయ్య గౌడ్ శ్రీనివాస్ రెడ్డి రాంచందర్ నాయక్ ప్రభాకర్ రహిమోద్దీన్ నాని స్వామీ మల్లా రెడ్డి మలోత్ బీమా తిరుపతి కొమురా రెడ్డి రఘు అబ్బి రెడ్డి యాకుబ్ రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**




**వరంగల్ జిల్లా కలెక్టరేట్ అక్టోబర్ 25 (ప్రజా జ్యోతి):** ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజక వర్గాల్లో ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి 'ఏ' ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయం లో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమ, తహసిల్దార్ శ్రీకాంత్, ఎలక్షన్ డి టి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మైలారం భక్తాంజనేయ స్వామికి మకర తోరణం బహుకరణ

**గణపురం ప్రజాజ్యోతి అక్టోబర్ 25:** గణపురం మండలంలోని మైలారం గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి శనివారం మకర తోరణం బహూకరించారు. మైలారం గ్రామానికి చెందిన పద్మనాభస్వామి కుమార్తె దివ్య స్వామివారికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీవెంకటరమణాచార్యులు నారాయణపూర్ ఆధ్వర్యంలో లలిత పద్మనాభస్వామి చేతుల మీదుగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి మకర తోరణాన్ని అందజేసిన దివ్యకు గ్రామస్థులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

